# కండిషనింగ్ Conditioning Lyrics in Telugu

తాత ముత్తాతల తాతనొచ్చినాను
తలరాత సరి చేయగా
ఆలకించరా తల ఇటుంచి మనవడా

మస్తిష్కంలో చొరబడతా
గందరగోళం మొదలెడతా
ఉతికారేస్తా బుర్రంతా శుభ్రం చేస్తా

జంతరు మంతరు చేసేస్తా
దెబ్బకు దెయ్యం వదిలిస్తా
తరాల గర్వం నరాల్లోకెక్కించేస్తా

మా వంశ గౌరవాన్ని మళ్ళీ గుర్తుచేస్తా
కండీషనింగ్ కండీషనింగ్
మా శాసనాల సారం అంతా నూరి పోస్తా
కండీషనింగ్ కండీషనింగ్

నీ స్థాయి నువ్వు తెలుసుకోరా రాకుమార
గద్దెనెక్కి తగ్గకుండా ఏలుకోరా
పైపైకి తిప్పు మీసం కండీషనింగ్
చూపు నీలో రోషం కండీషనింగ్

అధికారం ఒక వరము రా ఆహుమ్
అది నిన్ను వలచింది రా ఆహుమ్
నీ తీరు మారాలి రా ఆహుమ్
ఈ పొరలన్నీ తొలగాలి రా ఆహుమ్

వేలికేస్తే కాలికేసి కాలికేస్తే వేలికేసి
వేల ఏళ్ల జ్ఞానం నీ లోకి వొంపుతా
పక్కదారి పట్టకుండా పద్ధతుల్ని మరవకుండా
రాజరికపు దర్పం నీకు నేర్పుతా

తప్పు ఒప్పు తర్పమ్ నీలో పుట్టకుండా
మెదడు పైన ముసుగు తొడుగుతా
నిప్పు లాంటి సత్యం నిన్ను చేరకుండా
మత్తు లోన నిన్ను ముంచుతా

అందరొక్కటే అన్న ఆలోచన
ఈ రోజు తో నీలో కడిగివేయన
నాది నాదన్న ఓ భావన
భారత్లిర్క్స్.కోమ్
నింపేస్తాను అనువునా

భువికే నే మహారాజు రా ఆహుమ్

ప్రజలంతా పనివారు రా ఆహుమ్

నీకేవరు సరిలేరురా
ఈ నిజము మరవద్దు
తరముల పరువును తిరమున నిలుపుకొని

మీ ఆజ్ఞ తూచ తప్పకుండ ఆచరిస్తా
కండీషనింగ్ కండీషనింగ్
ఈ పురుషులందు నేనో పుణ్య పురుషుడవుతా
కండీషనింగ్ కండీషనింగ్

నా స్థాయి ఏంటో నేడు నాకే తెలిసేనంటా
గద్దెనెక్కి తగ్గకుండా ఏలుకుంటా
పైకి తిప్పుతాను మీసం కండీషనింగ్
చూపుతాను రోషం కండీషనింగ్

ఈ జ్ఞానం అంతా ఆస్తి లాగా దాచుకోరా
ఓ వారసత్వ సంపదల్లే చూసుకోరా
నీ వంశ వ్యాప్తి కోసం కండీషనింగ్
నిరంతరం కండీషనింగ్

*More Lyrics from [Rao Bahadur]*

BHARAT lyrics

# Conditioning Lyrics

Thaata mutthaatala Thaathanochinanu
Thalaraatha sari cheyaga
Aalakinchara thala itunchi manavadaa

Vasthishkamlo chorabadatha
Gandaragolam modaledatha
Uthikaarestha burrantha shubram chestha

Jantaru mantaru chesestha
Debbaku deyyam vadilistha
Tharaala garvam narallokekkinchestha

Maa vamsha gauravanni malli gurthuchestha
Conditioning conditioning
Maa shaashanala saaram antha noori postha
Conditioning conditioning

Nee sthayi nuvvu telusukora raakumara
Gaddhenekki thaggakunda elukora
Pai paiki thippu meesam conditioning
Chupu neelo rosham conditioning

Adhikaram oka varamu raa ahum
Adhi ninnu valachindi raa ahum
Nee theeru maarali raa ahum
Ee poralanni tholagaali raa ahum

Velikesthe kaalikestha kaalikesthe velikestha
Vela ella gnanam ne loki vomputha
Pakkadari pattakunda paddathulni maravakunda
Raajarikapu darpam neeku nerputha

Thappu oppu tharpam neelo puttakunda
Medhadu paina musugu thodugutha
Nippu lanti satyam ninnu cherakunda
Matthu lona ninnu munchutha

Andarokkate anna alochana
Ee roju tho neelo kadigiveyana
Bharatlyrics.com
Naadhi naadhanna o bhavana
Nimpesthanu anuvuna

Bhuvike ne maharaaju ra ahum
Prajalantha panivaaru ra ahum

Neekevaru sarilerura
Ee nijamu maravaddhu
Tharamula paruvunu thiramuna nilupukoni

Mee aagna thoocha tappakunda aacharistha
Conditioning conditioning
Ee purushulandhu neno punya purushudavtha
Conditioning conditioning

Naa sthayi ento nedu nake telisenanta
Gaddhenekki thaggakunda elukunta
Paiki thipputhanu meesam conditioning

Chuputhanu rosham conditioning

Ee gnanam antha aasthi laaga dachukora
O varasatva sampadalle chusukora
Ne vamsha vyapthi kosam conditioning
Nirantharam conditioning

*More Lyrics from Rao Bahadur*

BHARAT lyrics